# వ్యక్తి స్వయంసమృద్ధికి, సామాజికాభివృద్ధికి తోడ్పడేదే విద్య

డీఎస్సీ ప్రత్యేకం
విద్యాదృక్పథాలు




### విద్యా చరిత్ర

- విద్య అనేది తెలుగు పదం
- దీనికి ఆధారం సంస్కృత పదం విద్
- విద్ అంటే తెలుసుకోవడం, అవగాహన చెందటం, కనుగొనడం, సంభవించడం, భావించడం, జ్ఞానాన్ని పొందడం, ప్రజ్ఞను పొందడం.

**విద్యకు సమాన పదాలు, పర్యాయ పదాలు**

**1. శిక్ష**
- ఇది క్షాష్ లేదా శాస్ అనే సంస్కృత పదం నుంచి ఏర్పడింది
- 1. నియంత్రించడం, 2. నిర్దేశించడం, 3. బోధించడం
- క్రమశిక్షణతో కూడిన బోధనను అందించడం

**2. సంస్కారం**
- శిశువుకు సరైన ఆకృతిని పెంపొందించడం
- సంస్కారాల సంఖ్య 16
- వీటిని షోడశ సంస్కారాలు అంటారు

**3. ధర్మం**
- ఆచరణ ద్వారా వికాసాన్ని పెంపొందించడం
- విద్యను ఆంగ్లంలో ఎడ్యుకేషన్ అంటారు
- దీనికి ఆధారమైన లాటిన్ భాష పదాలు 2
  1. Educare – శిశువును అభివృద్ధి చెందించడం
  2. Educere – దారి చూపటం
  E – బయటకు
  Duco – వృద్ధిలోకి తీసుకురావడం

**విద్య పరిమితి, విస్తృత అర్థం**

**1. పరిమితార్థంలో విద్య**
- నాలుగు గోడల మధ్య అభ్యసించేది
- అంటే పాఠశాల లేదా కళాశాల లేదా విద్యా సంస్థ, ఉపాధ్యాయుడు, బోధనాపద్ధతులు
- వ్యక్తిత్వ వికాసం (సెల్ఫ్ డెవలప్‌మెంట్)
- దీన్ని సమర్థించింది జాన్ డ్యూయి

**జాన్ డ్యూయి**
- పాఠశాల మానవులపై ప్రభావాన్ని కలిగిస్తుంది
- పాఠశాల ఒక సూక్ష్మ ఆకృతి సమాజం
- జీవించడానికి తయారుకావడం కాదు జీవితమే విద్య
- సామాజిక సామర్థ్యాలను పెంపొందించడమే విద్య
- తన చుట్టూ ఉన్న పరిసరాలను అందిపుచ్చుకో గలిగే విధంగా సకల శక్తి సామర్థ్యాలను పెంపొందించేదే విద్య

**జాన్ డ్యూయి రచనలు –**
1. Democracy and Education
2. My Pedogagic Creed
3. School and Society

**2. విస్తృత అర్థంలో విద్య**
- ఉయ్యాల నుంచి మొదలుకొని చనిపోయే వరకు కొనసాగేదే విద్య
- విస్తృత అర్థంలో సమర్థించిన వ్యక్తి ‘జాన్ స్టువర్ట్ మిల్’, ‘ఎడ్వర్డ్ థ్రింగ్’
- విద్యాప్రతినిధి సంస్థలు అంటే ఆటస్థలాలు, విహార యాత్రలు గ్రంథాలయాలు మొదలైనవి
- సంపూర్ణ మూర్తిమత్వం (Complete Personality)

### చరిత్ర

- విద్య చరిత్ర యుగాలు – 4
1. ప్రాచీన యుగం (వేద, మలివేద, జైన, బౌద్ధ)
2. మధ్య యుగం (మహ్మదీయ)
3. ఆధునిక యుగం (విదేశీ విద్యా విధానం)
4. స్వాతంత్ర్య అనంతర యుగం (స్వదేశీ విద్యా విధానం)

**1. ప్రాచీన యుగం**

ఎ. వేదకాల విద్యా విధానం
- వేదకాలం అంటే వేదం + ఉపనిషత్తులు కలిపిన కాలం
- వేదానికి మరో పేరు ‘శ్రుతులు’/శృతులు
- అంటే జ్ఞానం, సామూహిక ప్రజ్ఞ, ఆధ్యాత్మికత
- ఉపనిషత్ అంటే ‘దగ్గరగా ఉంచడం’

### వేదాలు

**1. రుగ్వేదం**
- దీంట్లో సూక్తులు/ సంహితలు ఉంటాయి
- ప్రారంభంలో వీటి సంఖ్య 1017
- దీన్ని 10 భాగాలుగా విభజించారు

**2. యజుర్వేదం**
- యజ్ఞ, హోమ విధానాలు. ఇవి 2 భాగాలుగా ఉంటుంది.
  1. కృష్ణ  2. శుక్ల

**3. సామవేదం**
- భారతీయ సంగీత సంప్రదాయాలకు మూలం
- వీటిలోని భాగాలనే అచ్చికోస్ అంటారు

**4. అధర్వణ వేదం**
- ప్రధానంగా వైద్యశాస్త్రం
- దీన్ని 20 పుస్తకాలుగా రచించారు
- 9వ పుస్తకం ఆస్ట్రానమీని తెలియజేస్తుంది. ఖగోళశాస్త్రం/జ్యోతిష్య శాస్త్రం
- అధర్వణ వేదాన్ని పండితుల పుస్తకం అంటారు.

**పురోహిత వర్గం**
- 1. హోత్రి – రుగ్వేదంలో అనుభవం
- 2. ఉద్గాత్రి – సామవేదంలో అనుభవం
- 3. అధ్వర్య – యజుర్వేదంలో అనుభవం
- 4. బ్రాహ్మణ – వీరు పర్యవేక్షణ చేసేవారు

**వర్ణాలు – 4**
- వర్ణం అంటే దేహచ్ఛాయ (స్కిన్ టోన్) ప్రాతిపాదికన వర్గీకరించారు. ఇది భగవంతును సృష్టి
  1. బ్రాహ్మణులు  2. క్షత్రియులు
  3. వైశ్యులు  4. శూద్రులు
- శూద్రులకు విద్య అవసరం లేదని భావించారు
- అందువల్ల వీరు నియత పాఠశాల విద్యకు హాజరుకాలేదు/కానివ్వలేదు. అందువల్ల వీరు సామాజిక అనుభవాలను మాత్రమే పొందారు.

**ఆశ్రమ దశలు - 4**

1. బ్రహ్మచర్యం  2. గృహస్త్రాశ్రమం
3. వానప్రస్థం  4. సన్యాసాశ్రమం

1. బ్రహ్మచర్యం
- ఇది విద్యార్థి దశ
- బ్రహ్మచర్యం ముఖ్య ఉద్దేశం ‘ఇంద్రియ నిగ్రహం’
- ఈ కాలంలో 5 సం.లకే ఇంటి వద్ద సరస్వతి పూజతో విద్యారంభ ఉత్సవం జరుగుతుంది
- పాఠశాలలో చేర్చే ఉత్సవం – ఉపనయనం
- ఉపనయనం అంటే = ఉప – సమీప, నయనం – జ్ఞానం
- ఉపనయనానికి మరోపేరు = మవుజీబంధనం, గురువు దగ్గరకు చేర్చుట
- ద్విజులు = ఉపనయనం జరిగిన వారు
- ద్విజ = రెండు జన్మలు
- మొదటి జన్మ – శరీర ఆకృతి
- రెండో జన్మ – జ్ఞానం కోసం

### విద్యా సంస్థలు

విద్యాసంస్థలు 3 స్థాయిలు
1. గురుకులాలు / ఆశ్రమాలు
2. పరిషత్‌లు
3. సమ్మేళనాలు
- ఉపాధ్యాయులు
  1. గురు – గు = చీకటి, రు = నియంత్రణ
  2. అతిగురు, ఆచార్య, ద్రష్ట (జ్ఞాని), ఒజ్జ

**గురుకులాల్లోకి ప్రవేశం**
- వారసత్వ లక్షణాల పరిశీలన అంటే వృత్తి విద్యలు
- విద్యార్థి – అంతేవాసి
- మేఖల – నడుముకు ధరించేది
- ప్రార్థన/శాంతిపాఠం – ఓం సహనావవతు
- బోధన భాష – సంస్కృతం
- సంస్కృతి – హిందూ
- హిందూ సంస్కృతిని గురించి భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ‘ఇది జీవన విధానం’ అని పేర్కొంది.
- నాగరికత – ఆర్య

**ఆచరణాత్మక విద్యలు**
1. యజాజ్ఞి – యజ్ఞాల్లో సహాయం
2. పశువులను మచ్చిక
3. నేలసాగు
4. భిక్షాటన

**భిక్షాటన ఉద్దేశం – సానుభూతి కోసం**
- విద్యాముగింపు ఉత్సవం – సమవర్తనం అనే స్నాతకం
- మూల్యాంకనం కూడా ఉండేది

2. గృహస్త్రాశ్రమం – వంశాన్ని వృద్ధి చేసే దశ
3. వానప్రస్థం – బంధానికి దూరంగా వన ఆశ్రమంలో నివసించే దశ
4. సన్యసాశ్రమం – మోక్షాన్ని పొందే దశ

**పురుషార్థాలు**

1. ధర్మం  2. అర్థం
3. కామం  4. మోక్షం
- వీటిలో అధిక ప్రాధాన్యత ధర్మానికే

**బోధనా పద్ధతులు**
1. ప్రకృతి ఆధార సహజ విద్య
2. ఉపన్యాస పద్ధతి / మౌఖిక పద్ధతి
3. ఆచరణాత్మక విద్య
4. ప్రశ్న పద్ధతి
5. చర్చా పద్ధతి
6. ధ్యానం – శ్రవణం, మననం, నిధిధ్యాసనం (సత్యాన్ని అన్వేషించడం)
7. మానిటోరియల్ – బెల్ పద్ధతి
- ప్రతిభావంతులను సూత్రధారులు అని పేర్కొంటారు
- సహవిద్యార్థులకు వీరే బోధిస్తారు
- ఈ విధానాన్ని గమనించిన బెల్ అనే వ్యక్తి దీన్ని ఇంగ్లండ్, స్కాట్‌ల్యాండ్‌లలో వినియోగించడం వల్ల దీన్ని బెల్ విధానం అంటారు

**ముఖ్య ఉపనిషత్తులు – 4**
1. చాందోగ్య ఉపనిషత్తు – వేదాలను చదివిన మొదటి వ్యక్తి ‘నారదుడు’ అని ఇందులో వివరించారు
2. కేనోపనిషత్తు – ప్రశ్నా పద్ధతిని వివరించారు
3. తైత్తరీయోపనిషత్తు – ప్రశ్నలను అడిగినవాడు నాలుగు అవకాశాలను గురించి చర్చించినది
4. బృహదారణ్యకోపనిషత్తు – అభ్యసనం 3 దశలుగా పేర్కొన్నారు.. శ్రవణం, మననం, నిధి ధ్యాసనం

**విద్య అంతిమ ఆశయం**
- చిత్తవృత్తి నిరోధం
- బుద్ధిని క్రమబద్ధీకరించడం
- ఇది రెండు దశల్లో జరుగుతుంది
  1. ఐహికం (అపర విద్య)
  2. ఆయుష్మికం (పరావిద్య)
- వేదాలను అనుసరించి జ్ఞానం రెండు భాగాలు
  1. నశ్వర జ్ఞానం – నశించేది (అపర విద్య)
  2. స్వాజ్ఞానం – నశించదు/ మోక్షాన్ని పొందే జ్ఞానం (పరా విద్య)

**విద్యా ప్రాధాన్యత**

1. రీడింగ్  2. రైటింగ్
3. అరిథ్‌మెటిక్

దయానంద సరస్వతి – గోబ్యాక్ టు వేదాస్ అనే నినాదం ఇచ్చాడు. ‘సత్యార్థ ప్రకాశం’ అనే గ్రంథ రచయిత. ఆర్య సమాజ స్థాపకుడు. శీల నిర్మాణమే విద్య అని పేర్కొన్నాడు.

**గుర్తించదగిన వ్యక్తులు**
- మంత్రులను సంరక్షించే కుటుంబాలకు సంబంధించి ‘వామదేవ’.
- ఆర్యభట్ట – ‘0’ (సున్నా)ను కనుగొన్నాడు.

**మహిళా విద్య**
- మహిళలు పురుషులతో సమానంగా విద్యను అభ్యసించేవారు
- వీరు ఎక్కువగా గృహం దగ్గరే లలిత కళలను అభ్యసించేవారు
- అర్ధాంగిని – యజ్ఞాలలో భాగస్వామ్యం
- శక్తిక – సైనిక విద్య/ధనుర్విద్య/ధనుర్వేదం
- శిక్షికా – బోధించే మహిళలు
- సంహిత – మహిళలు రచించిన సూక్తులు
- మ/దుహిత – పాలు పితకడం వంటి కళలు
- బ్రహ్మవాదిని – బాగా విద్యను అభ్యసించిన వారు
- మహిళలు అధికంగా అభ్యసించినవి – గృహం వద్ద లలిత కళలు
- గుర్తింపు పొందిన మహిళలు – గార్గి, మైత్రేయి
- గార్గి తన భర్త యాజ్ఞవల్క్యుడిపై వేదాంత వాదనలో విజయం సాధించారు
- మహిళా విద్య ఆటంకానికి కారణం
  1. మను స్మృతి
  2. బాల్య వివాహాలు

**మలివేదకాల విద్యా విధానం**
- ఈ కాలంలో వేదాలకు బదులుగా బ్రాహ్మణాలు

1. ఐతరేయ బ్రాహ్మణం – రుగ్వేదం
- ఐతరేయ బ్రాహ్మణంలో క్షత్రియుల ప్రథమ వర్గమని, ఉచ్చారణ పద్ధతులను గురించి పేర్కొన్నారు.

2. జైమిని బ్రాహ్మణం – సామవేదం
3. శతపథ బ్రాహ్మణం – యజుర్వేదం
4. గోపథ బ్రాహ్మణం – అధర్వణ వేదం
- ఉపనిషత్తులకు బదులుగా అరణ్యకాలు రూపొందించబడ్డాయి

**జ్ఞానం రెండు భాగాలు**

1. ద్రయాస జీవన మార్గం
- మానవుడు చేసే కర్మలు, ధర్మాల ద్వారా తొలగిపోతాయి

2. శ్రేయస జీవన మార్గం
- మంచితనం, మానవత్వం

దుర్గాప్రసాద్
సీనియర్ ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్

### విద్య, ఉద్యోగ సమాచారం

**ఐజీసీఏఆర్‌లో....**

కల్పక్కంలోని ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్ (ఐజీసీఏఆర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 91
- పోస్టులు: సైంటిఫిక్ ఆఫీసర్, సైంటిఫిక్ అసిస్టెంట్, నర్స్, ఫార్మసిస్ట్, టెక్నీషియన్ తదితరాలు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: జూన్ 30
- వెబ్‌సైట్: https://www.igcar.gov.in

**ఏడీఏలో...**

ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 20
- పోస్టులు: ప్రాజెక్ట్ అడ్మిన్ అసిస్టెంట్, ప్రాజెక్ట్ సీనియర్ అడ్మిన్ అసిస్టెంట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 25
- వెబ్‌సైట్: https://www.ada.gov.in

**డిజైన్ ఇంజినీర్లు...**

రక్షణ శాఖ పరిధిలోని హెవీ వెహికల్స్ ఫ్యాక్టరీలో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 6
- పోస్టులు: సీనియర్ డిజైన్ ఇంజినీర్
- విభాగాలు: ఎలక్ట్రికల్, మెకానికల్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: జూలై 5
- వెబ్‌సైట్: www.avnl.co.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: పాలిటీ, తెలంగాణ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# టాడ్‌పోల్ లార్వాలో బాహ్య మొప్పల జతల సంఖ్య?

డీఎస్సీ ఎస్‌జీటీ
సైన్స్ కంటెంట్



1. జతపరచండి.

| | |
|---|---|
| 1. అండోత్పాదకాలు | ఎ. టాడ్‌పోల్ దశ నుంచి పౌఢజీవిగా మారడం |
| 2. రూపవిక్రియ | బి. పక్షులు |
| 3. పిండం | సి. శరీరం వెలుపల జరిగే ఫలదీకరణం |
| 4. బాహ్యఫలదీకరణం | డి. అభివృద్ధి చెందిన సంయుక్త బీజం |

1) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి  2) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
3) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ  4) 1–బి, 2–సి, 3–డి, 4–ఎ

2. పుష్పం పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థ?
1) కీలం  2) కేసరావళి
3) అండాశయం  4) ఆకర్షక పత్రాలు

3. శుక్రకణం + అండం = .....?
1) సంయుక్త బీజం  2) కోరకం
3) పిల్లకణం  4) భ్రూణం

4. రూప విక్రియ కింది ఏ జీవిలో జరుగుతుంది?
1) మానవుడు  2) ఒంటె
3) పాము  4) కప్ప

5. బాహ్య ఫలదీకరణం కింది ఏ జీవిలో జరుగుతుంది?
1) చేప  2) పిల్లి
3) ఈగ  4) ఎలుక

6. అంతర ఫలదీకరణం కింది ఏ జీవిలో జరుగుతుంది?
1) చేప  2) కప్ప
3) 1, 2  4) మానవుడు

7. శుక్రకణం జీవిత కాలం?
1) 24 గంటలు  2) 48 గంటలు
3) 72 గంటలు  4) 24–72 గంటలు

8. అండం జీవిత కాలం?
1) 24 గంటలు  2) 48 గంటలు
3) 72 గంటలు  4) 24–72 గంటలు

9. గర్భాశయం ఏ భాగంలో ఉంటుంది?
1) పొట్ట  2) ఛాతీ
3) మెడ  4) పొత్తికడుపు

10. పట్టు పురుగుల ఆహారం?
1) మందార ఆకులు 2) మునగ ఆకులు
3) మల్బరీ ఆకులు  4) మామిడి ఆకులు

11. మానవునిలో గర్భావధి కాలం?
1) 270 – 280 రోజులు
2) 280 – 290 రోజులు
3) 290 – 300 రోజులు
4) 300 – 310 రోజులు

12. కప్పలు ఏకాలంలో ఫలదీకరణంలో పాల్గొంటాయి?
1) వసంత కాలం  2) వర్షాకాలం
3) ఎండాకాలం  4) శీతాకాలం

13. ఒక జంతువు గుడ్డు పెడుతుందా లేదా పిల్లల్ని కంటుందా అని దేన్ని చూసి నిర్ధారించవచ్చు?
1) చెవి  2) రోమాలు
3) 1, 2  4) చెప్పలేం

14. పిల్లల్ని కనే జంతువులను ఏమంటారు?
1) అండోత్పాదకాలు
2) శిశోత్పాదకాలు
3) పిండోత్పదకాలు
4) పార్థినోజెనెసిస్

15. కింది వాటిలో శిశోత్పాదకం?
1) సొర చేప  2) సముద్ర పాము
3) రక్త పింజర  4) పైవన్నీ

16. సంయోగబీజాలు ఏర్పడకుండా కొత్తతరాన్ని ఏర్పరిచే పద్ధతి?
1) అలైంగిక ప్రత్యుత్పత్తి
2) లైంగిక ప్రత్యుత్పత్తి
3) భిన్నోత్పత్తి  4) పిండోత్పత్తి

17. అలైంగిక ప్రత్యుత్పత్తి జరపని జీవి?
1) అమీబా  2) పారామీషియం
3) హైడ్రా  4) వానపాము

18. హైడ్రాలో జరిగే అలైంగిక ప్రత్యుత్పత్తి?
1) ద్విధావిచ్ఛిత్తి  2) బహుధావిచ్ఛిత్తి
3) కోరకీభవనం  4) సిద్ధ బీజోత్పత్తి

19. ద్విధా విచ్ఛిత్తిలో ఒక అమీబా నుంచి ఎన్ని పిల్ల అమీబాలు ఏర్పడతాయి?
1) 1  2) 2  3) 3  4) 4

20. శుక్రకణం చలించడానికి కావాల్సిన శక్తిని అందించేది?
1) రైబోజోమ్స్  2)టోకాండ్రియా
3) లైసోజోమ్స్  4) గాల్జీ సంక్లిష్టం

21. శుక్రకణం చలించడానికి కావాల్సిన శక్తి ఎక్కడ ఉత్పత్తి అవుతుంది?
1) తల  2) మధ్యభాగం
3) తోక  4) శుక్రకణం

22. శుక్రకణంలో మైటోకాండ్రియాలు ఉండే ప్రదేశం?
1) తల  2) మధ్య భాగం
3) తోక  4) 1, 2

23. ఒక స్త్రీ బీజకోశం నుంచి నెలకు ఎన్ని అండాలు విడుదల అవుతాయి?
1) 1  2) 2  3) 3  4) 4

24. కింది వాటిలో ద్వయస్థితికం?
1) శుక్రకణం  2) అండం
3) సంయుక్త బీజం  4) అంకురచ్ఛదం

25. సంయుక్త బీజం భ్రూణంగా మార్పు చెందే ప్రక్రియ?
1) ఫలదీకరణం  2) గర్భం దాల్చడం
3) శిశుజననం  4) గర్భావధికాలం

26. పూర్తిగా అభివృద్ధి చెందిన పిండాన్ని ఏమంటారు?
1) అండం  2) పిండం
3) భ్రూణం  4) శిశువు

27. టెస్ట్ ట్యూబ్ బేబీలో పిండాభివృద్ధి జరిగే చోటు?
1) పరీక్ష నాళిక
2) తల్లి గర్భాశయం
3) కృత్రిమ గర్భాశయం
4) తండ్రి ప్రత్యేక సంచి

28. ఐవీఎఫ్ అంటే?
1) Invirto Fertilization
2) Intravertical Fertilization
3) Invertical Fertilization
4) Intervertixal Fertilization

29. రూపవిక్రియ చూపని జీవి?
1) వానపాము  2) కప్ప
3) సీతాకోక చిలుక  4) బొద్దింక

30. కప్ప లార్వా?
1) రిగ్లర్  2) టంబ్లర్
3) మగ్గట్  4) టాడ్‌పోల్

31. క్లోనింగ్ ద్వారా మొదటగా సృష్టించిన జీవి?
1) మేక  2) గొర్రె
3) పంది  4) ఒంటె

32. క్లోనింగ్ ప్రక్రియను మొదటిసారి నిర్వహించింది?
1) జూలీ రాబర్ట్  2) ఇయాన్ విల్మట్
3) ఆడమ్  4) విల్సన్

33. క్లోనింగ్ ప్రక్రియ ద్వారా జన్మించిన గొర్రె పేరు?
1) లాలీ  2) బాలీ
3) డాలీ  4) జూలీ

34. జతపరచండి.

| | |
|---|---|
| 1. బాహ్య ఫలదీకరణం | ఎ. టెస్ట్ ట్యూబ్ బేబీలు |
| 2. ఐవీఎఫ్ | బి. కప్ప |
| 3. అంతర ఫలదీకరణం | సి. డాలీ |
| 4. ఇయాన్ విల్మట్ | డి. ఒంటె |
| 5. ఉభయ లైంగిక జీవి | ఇ. జలగ, వానపాము |

1) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి, 5–ఇ  2) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి, 5–ఇ
3) 1–ఇ, 2–డి, 3–సి, 4–బి, 5–ఎ  4) 1–సి, 2–బి, 3–ఎ, 4–డి, 5–ఇ

35. జతపరచండి.

| | |
|---|---|
| 1. కోరకీభవనం | ఎ. గబ్బిలం |
| 2. శిశోత్పాదక జీవి | బి. జన్యువులు |
| 3. వంశపారంపర్య లక్షణాలు | సి. హైడ్రా |
| 4. స్త్రీ బీజ కోశం | డి. శుక్రకణం |
| 5. ముష్కాలు | ఇ. అండం |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి, 5–ఇ  2) 1–ఇ, 2–డి, 3–సి, 4–బి, 5–ఎ
3) 1–సి, 2–ఎ, 3–బి, 4–ఇ, 5–డి  4) 1–డి, 2–ఇ, 3–ఎ, 4–బి, 5–సి

36. ప్రత్యుత్పత్తికి సంబంధించి కింది వాటిలో సరైనది?
1. సజీవుల్లో జరిగే ముఖ్యమైన జీవన క్రియ
2. ప్రకృతి సమతుల్యతను కాపాడుతుంది
3. ఒక జీవి లక్షణాలను తర్వాత తరానికి చేరవేస్తుంది
4. జాతి అంతరించిపోకుండా కాపాడుతుంది
1) 1  2) 1, 2
3) 1, 2, 3  4) పైవన్నీ

37. డాలీ అనే సరికొత్త గొర్రెను క్లోనింగ్‌తో సృష్టించిన సంవత్సరం?
1) 1993, ఏప్రిల్ 5  2) 1994, మే 5
3) 1995, జూన్ 5
4) 1996, జూలై 5

38. డాలీ ఊపిరితిత్తుల వ్యాధితో మరణించిన సంవత్సరం?
1) 2001, జనవరి 14
2) 2002, ఫిబ్రవరి 14
3) 2004, మార్చి 14
4) 2003, ఫిబ్రవరి 14

39. జతపరచండి

| | |
|---|---|
| 1. స్త్రీ, పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థల నుంచి | ఎ. సంయోగ బీజం నుంచి తయారవు తుంది |
| 2. ద్వయ స్థితికం | బి. సంయుక్త బీజం |
| 3. ఉభయ లైంగిక జీవి | సి. వానపాము |
| 4. ఏక లింగజీవి | డి. మానవుడు |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–డి, 2–ఎ, 3–బి, 4–సి
4) 1–బి, 2–సి, 3–ఎ, 4–డి

40. జతపరచండి

| | |
|---|---|
| 1. టెస్టోస్టిరాన్ | ఎ. ముష్కాలు |
| 2. ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ | బి. స్త్రీ బీజ కోశాలు |
| 3. థైరాక్సిన్ | సి. థైరాయిడ్ గ్రంథి |
| 4. రుతుచక్రం ఆగిపోవడం | డి. మెనోపాజ్ |

1) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
2) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
3) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
4) 1–ఎ, 2–సి, 3–డి, 4–బి

41. జతపరచండి

| | |
|---|---|
| 1. తోక | ఎ. శుక్రవాహికలు |
| 2. ఒకే పొరతో కప్పబడి ఉండటం | బి. స్త్రీ బీజ కోశాలు |
| 3. అండపుటికలు | సి. అండం |
| 4. జత ఉంటాయి | డి. శుక్రకణం |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2) 1–సి, 2–ఎ, 3–డి, 4–బి
3) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి
4) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ

45. టాడ్‌పోల్ డింభకం ఆహారం?
1) చేపలు  2) పురుగులు
3) మొక్కలు  4) లక్క పురుగులు

46. టాడ్‌పోల్ లార్వాలో బాహ్య మొప్పల జతల సంఖ్య?
1) 1  2) 2  3) 3  4) 4

42. జతపరచండి

| | |
|---|---|
| 1. ఫలదీకరణం జరిగే ప్రదేశం | ఎ. టాడ్‌పోల్ దశ నుంచి ప్రౌఢజీవిగా మారడం |
| 2. ఆడపిల్లలో ద్వితీయలైంగిక లక్షణాలు | బి. ఈస్ట్రోజన్ |
| 3. పిండ ప్రతిస్థాపన | సి. ప్రొజెస్టిరాన్ |
| 4. శిశువులకు పాలు | డి. ప్రోలాక్టిన్ |

1) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి  2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి  4) 1–సి, 2–బి, 3–ఎ, 4–సి

43. శిశువు పెరుగుదల జరిగే ప్రదేశం?
1) స్త్రీ బీజ కోశం  2) ఫాలోపియన్ నాళం
3) గర్భాశయం  4) శుక్రవాహిక

44. జతపరచండి.

| | |
|---|---|
| 1. శాకాహారి | ఎ. అండకణాల సమూహం |
| 2. మాంసాహారి | బి. శుక్రకణాల సమూహం |
| 3. మిల్ట్ | సి. ప్రౌఢకప్ప |
| 4. స్పాన్ | డి. టాడ్‌పోల్ |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–సి, 2–ఎ, 3–డి, 4–బి
4) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి

47. కప్ప టాడ్‌పోల్ లార్వా ఏ జీవిని పోలి ఉంటుంది?
1) చేప  2) పాము
3) బల్లి  4) పావురం

48. జతపరచండి.

| | |
|---|---|
| 1. గుండె | ఎ. 14 రోజులు |
| 2. పురీషనాళం | బి. 21 రోజులు |
| 3. ముందు కాళ్లు | సి. 63 రోజులు |
| 4. వెనుక కాళ్ళు | డి. 70 రోజులు |
| 5. ఎముకలు | ఇ. 28 రోజులు |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి, 5–ఇ
2) 1–ఇ, 2–డి, 3–సి, 4–బి, 5–ఎ
3) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి, 5–ఇ
4) 1–సి, 2–బి, 3–ఇ, 4–ఎ, 5–డి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1.1 | 2.2 | 3.1 | 4.4 |
| 5.1 | 6.4 | 7.4 | 8.1 |
| 9.4 | 10.3 | 11.1 | 12.2 |
| 13.3 | 14.2 | 15.4 | 16.1 |
| 17.4 | 18.3 | 19.2 | 20.2 |
| 21.2 | 22.2 | 23.1 | 24.3 |
| 25.2 | 26.3 | 27.2 | 28.1 |
| 29.1 | 30.4 | 31.2 | 32.2 |
| 33.3 | 34.1 | 35.3 | 36.4 |
| 37.4 | 38.4 | 39.1 | 40.2 |
| 41.4 | 42.3 | 43.3 | 44.2 |
| 45.3 | 46.3 | 47.1 | 48.1 |

స్రవంతి
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్